


# వ్రేలు / దేవుని వ్రేలు

**<u>మూల వాక్యము : యోహాను 20 : 24 – 29</u>** యేసు వచ్చినప్పుడు, పండ్రెండుమందిలో ఒకడైన దిదుమ అనబడిన
తోమా వారితో లేకపోయెను. 25 గనుక తక్కిన శిష్యులు – మేము ప్రభువును చూచితిమని అతనితో చెప్పగా అతడు
– నేనాయన చేతులలో మేకుల గురుతును చూచి నా వ్రేలు ఆ మేకుల గురుతులో పెట్టి, నా చెయ్యి ఆయన
ప్రక్కలో ఉంచితేనే గాని నమ్మనే నమ్మనని వారితో చెప్పెను. 26 ఎనిమిది దినములైన తరువాత ఆయన శిష్యులు
మరల లోపల ఉనప్పుడు తోమా వారితోకూడ ఉండెను. తలుపులు మూయబడి యుండగా యేసు వచ్చి మధ్యను
నిలిచి – మీకు సమాధానము కలుగును గాక అనెను. 27 తరువాత తోమాను చూచి – నీ వ్రేలు ఇటు చాచి నా
చేతులు చూడుము; నీ చెయ్యి చాచి నా ప్రక్కలో ఉంచి, అవిశ్వాసివి కాక విశ్వాసివై యుండుమనెను. 28 అందుకు
తోమా ఆయనతో – నా ప్రభువా, నా దేవా అనెను. 29 యేసు – నీవు నన్ను చూచి నమ్మితివి, చూడక నమ్మినవారు
ధన్యులని అతనితో చెప్పెను.

## <u>పరిశుద్ధ గ్రంథంలో దేవుని వ్రేలు చేసిన కార్యములు :</u>

**<u>1. ఐగుప్తు దేశము మీదికి తెగుళ్లు పంపిన దేవుని వ్రేలు : నిర్గమ 8 : 16 – 19</u>** అందుకు యెహోవా మోషేతో
నీవు నీ కఱ్ఱ చాపి యీ దేశపు ధూళిని కొట్టుము. అది ఐగుప్తు దేశమందంతటను పేలగునని అహరోనుతో
చెప్పుమనగా వారు అట్లు చేసిరి. 17 అహరోను తన కఱ్ఱను పట్టుకొని చెయ్యి చాపి ఆ దేశపు ధూళిని కొట్టినప్పుడు
పేలు మనుష్యులమీదను జంతువులమీదను ఉండెను; ఐగుప్తు దేశమందంతటను ఆ దేశపు దూళి అంతయు
పేలాయెను. 18 శకునగాండ్రు కూడ పేలను పుట్టించవలెనని తమ మంత్రములచేత అట్లు చేసిరిగాని అది వారివలన
కాక పోయెను. పేలు మనుష్యులమీదను జంతువులమీదను ఉండగా. 19 శకునగాండ్రు – ఇది దైవశక్తి (దేవుని
వ్రేలు అని ఫుట్ నోట్‌లో వ్రాయబడియుంది) అనిఫరోతో చెప్పిరి. అయితే యెహోవా చెప్పినట్లు ఫరో హృదయము
కఠినమాయెను, అతడు వారిమాట వినకపోయెను.

**<u>2. ధర్మశాస్త్రమును వ్రాసిన దేవుని వ్రేలు : నిర్గమ 31 : 18</u>** మరియు ఆయన సీనాయి కొండమీద మోషేతో మాటలాడుట చాలించిన తరువాత ఆయన తన శాసనములుగల రెండు పలకలను, అనగా దేవుని వ్రేలితో వ్రాయబడిన రాతి పలకలను అతనికిచ్చెను.

**<u>3. శాసనము వ్రాసిన దేవుని వ్రేలు : దాని 5 : 5</u>** ఆ గడియలోనే మానవ హస్తపు వ్రేళ్లు కనబడి, దీపము దగ్గర రాజుయొక్క నగరు గోడ పూత మీద ఏదో యొక వ్రాత వ్రాయుచున్నట్టుండెను. రాజు ఆ హస్తము వ్రాయుట చూడగా.

**<u>4. దయ్యములను వెళ్లగొట్టిన దేవుని వ్రేలు : లూకా 11 : 20</u>** అయితే నేను దేవుని వ్రేలితో దయ్యములను వెళ్ళగొట్టుచున్న యెడల నిశ్చయముగా దేవుని రాజ్యము మీయొద్దకు వచ్చియున్నది.

**<u>5. స్వస్థపరచిన దేవుని వ్రేలు : మార్కు 7 : 33</u>** సమూహములోనుండి ఆయన వానిని ఏకాంతమునకు తోడుకొనిపోయి, వాని చెవులలో తన వ్రేళ్లుపెట్టి, ఉమ్మివేసి, వాని నాలుక ముట్టి.

**<u>6. ఏమో వ్రాసిన దేవుని వ్రేలు : యోహాను 8 : 6</u>** ఆయన మీద నేరము మోపవలెనని ఆయనను శోధించుచు ఈలాగున అడిగిరి. అయితే యేసు వంగి, నేలమీద వ్రేలితో ఏమో వ్రాయుచుండెను.

**<u>యాజకుని వ్రేళ్లు :</u>**

**<u>1. క్షమాపణ కొరకు రక్త ప్రోక్షణము చేయు వ్రేళ్లు : లేవీ 4 : 17 – 20</u>** ఆ యాజకుడు ఆ రక్తములో తన వ్రేలు ముంచి అడ్డతెర వైపున యెహోవా సన్నిధిని ఏడుమారులు దాని ప్రోక్షింపవలెను. [18] మరియు అతడు దాని రక్తములో కొంచెము ప్రత్యక్షపు గుడారములో యెహోవా సన్నిధినున్న బలిపీఠపు కొమ్ములమీద చమిరి ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారము నొద్దనున్న దహన బలిపీఠము అడుగున ఆ రక్తశేషమంతయు పోయవలెను. [19] మరియు అతడు దాని క్రొవ్వు అంతయు తీసి బలిపీఠముమీద దహింపవలెను. [20] అతడు పాపపరిహారార్థ బలియగు కోడెను చేసినట్లు దీనిని చేయవలెను; అట్లే దీని చేయవలెను. యాజకుడు వారి నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయగా వారికి క్షమాపణ కలుగును.

**<u>2. నూనెను ప్రోక్షించు వ్రేళ్లు : లేవీ 23 : 14 – 16</u>** మీరు మీ దేవునికి అర్పణము తెచ్చువరకు ఆ దినమెల్ల మీరు రొట్టె యేమి పేలాలేమి పచ్చని వెన్నులేమి తినకూడదు. ఇది మీ తరతరములకు మీ నివాసస్థలములన్నిటిలో నిత్యమైన కట్టడ. [15] మీరు విశ్రాంతి దినమునకు మరునాడు మొదలుకొని, అనగా అల్లాడించు పనను మీరు తెచ్చిన దినము మొదలుకొని యేడు వారములు లెక్కింపవలెను; లెక్కకు తక్కువ కాకుండ ఏడు వారములు లెక్కింపవలెను; లెక్కకు తక్కువ కాకుండ ఏడు వారములు ఉండవలెను. [16] ఏడవ విశ్రాంతి దినపు మరుదినమువరకు మీరు ఏబది దినములు లెక్కించి యెహోవాకు క్రొత్త ఫలముతో నైవేద్యము అర్పింపవలెను.

**<u>మానవుని వ్రేళ్ళు :</u>**

**<u>1. అపవిత్రపరచబడిన వ్రేళ్లు : యెషయా 59 : 3</u>** మీ చేతులు రక్తముచేతను మీ వ్రేళ్లు దోషముచేతను అపవిత్రపర చబడియున్నవి మీ పెదవులు అబద్ధములాడుచున్నవి మీ నాలుక కీడునుబట్టి మాటలాడుచున్నది.

**<u>2. తిరస్కరించుటకు వాడే వ్రేళ్లు : యెషయా 58 : 9</u>** అప్పుడు నీవు పిలువగా యెహోవా ఉత్తర మిచ్చును నీవు మొఱ్ఱపెట్టగా ఆయన – నేనున్నాననును. ఇతరులను బాధించుటయు వేలుపెట్టి చూపి తిరస్కరించుటయు చెడ్డ దానినిబట్టి మాటలాడుటయు నీవు మాని.

**<u>3. విగ్రహములను చేసిన వ్రేళ్లు : యెషయా 2 : 8</u>** వారి దేశము విగ్రహములతో నిండియున్నది వారు తమ చేతిపనికి తాము వ్రేళ్లతో చేసిన దానికి నమస్కారము చేయుదురు.

**<u>4. గురుతులు చూపు వ్రేళ్లు : సామెతలు 6 : 13</u>** వాడు కన్ను గీటుచు కాళ్లతో సైగచేయును వ్రేళ్లతో గురుతులు చూపును.

**<u>5. కోసివేయబడిన వ్రేళ్లు : న్యాయాధి 1 : 6</u>** అదోనీ బెజెకు పారిపోగా వారు అతని తరిమి పట్టుకొని అతని కాలు చేతుల బొట్టన వ్రేళ్లను కోసివేసిరి.

**<u>6. మనుష్యుల భారమును కదలింపని వ్రేళ్లు : మత్తయి 23 : 4</u>** మోయ శక్యముకాని భారమైన బరువులు కట్టి మనుష్యుల భుజములమీద వారు పెట్టుదురేగాని తమ వ్రేలితోనైన వాటిని కదలింపనొల్లరు.

**లూకా 11 : 46** ఆయన – అయ్యో, ధర్మశాస్త్రోపదేశకులారా, మోయ శక్యముకాని బరువులను మీరు మనుష్యుల మీద మోపుదురు గాని మీరు ఒక వ్రేలితోనైనను ఆ బరువులను ముట్టరు.

**విశ్వాసి కలిగి యుండవలసిన వ్రేళ్లు :**

**1. పోరాటము నేర్చుకొనే వ్రేళ్లు : కీర్తనలు 144 : 1** నాకు ఆశ్రయదుర్గమగు యెహోవా సన్నుతింపబడును గాక ఆయన నా చేతులకు యుద్ధమును నా వ్రేళ్లకు పోరాటమును నేర్పువాడైయున్నాడు.

**2. కదురు పట్టుకొని వడుకు వేళ్లు : సామెతలు 31 : 19** ఆమె పంటెను చేతపట్టుకొనును తన వ్రేళ్లతో కదురు పట్టుకొని వడుకును.

**3. జటామాంసి స్రవించిన వ్రేళ్లు : పరమ 5 : 5** నా ప్రియునికి తలుపు తీయ లేచితిని నా చేతులనుండియు నా వ్రేళ్లనుండియు జటామాంసి గడియలమీద స్రవించెను.

**హెచ్చరిక : లూకా 16 : 24** తండ్రివైన అబ్రాహామా, నాయందు కనికరపడి, తన వ్రేలికొనను – నీళ్లలోముంచి నా నాలుకను చల్లార్చుటకు లాజరును పంపుము; నేను ఈ అగ్ని జ్వాలలో యాతనపడుచున్నానని కేకలువేసి చెప్పెను.

**ముగింపు :** ప్రియ సహోదరుడా,సహోదరి నీవు ఎలాంటి వ్రేళ్లు కలిగియున్నావు నీ వ్రేళ్లను దేని కొరకు ఉపయోగించుచున్నావు? ఒక సారి పరిశీలించుకో......